జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 31 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 7



## ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి



2లో...



# ప్రణాళిక బద్ధమైన... పునాదులు వేస్తాం...

2లో...

- సంస్థ వ్యాపార విస్తరణకు ప్రణాళికలు
- థర్మల్, సోలార్ విద్యుత్ రంగంలో సరిపడా అనుభవం
- పర్యావరణహితానికై అధిక చొరవ
- వచ్చే ఆర్థిక సంవత్సరంలో కొత్త గనుల ప్రారంభం
- సింగరేణి వృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం, సంస్థ సీఎండి కసరత్తులు
- కార్మికుల సంక్షేమమే మా ప్రధాన ఎజెండా

ప్రజాజ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూలో డైరెక్టర్ (పా), పి & పి వెంకటేశ్వర రెడ్డి



## నూతన సంవత్సర వేడుకలకు
# పలు ఆంక్షలు

- జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 న విస్తృత తనిఖీలు
- అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి.
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):** ఆనందోత్సాహాల మధ్య న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకల వేళ జిల్లా ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు. డిసెంబర్ 31 న జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతాయని, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలైన నిర్వహకులు పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలని, ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా

మిగతా 2లో...



2లో...

## రామాలయంకు
# ముక్కోటి శోభ

## తెలంగాణకై కొట్లాడింది..
# టియూడబ్ల్యూజే మాత్రమే...

- జర్నలిస్టులకు ప్రత్యేక నిధిని సాధించింది కూడా మన సంఘమే
- ఆంధ్రా పెత్తందారీ యూనియనతో ఒరిగేదేమీ లేదు..
- జర్నలిస్టుల ఇండ్ల సలాల సమస్యను వదిలిపెట్టేది లేదు..
- సభ్యత్వ నమోదు చేసుకోండి... మేమంతా మీతోనే ఉంటాం..
- టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) హెచ్`143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు ప్రారంభం
- జిల్లా నలుమూలల నుంచి హాజరైన జర్నలిస్టులు



**కొత్తగూడెం / డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి):** తెలంగాణకై కొట్లాడింది టియూడబ్ల్యూజే మాత్రమేనని, జర్నలిస్టులకు ప్రత్యేక నిధిని సాధించింది కూడా మన సంఘమేనని, రికార్డు స్థాయిలో 20,300పై చిలుకు అక్రిడేషన్లు అందజేసిన ఘనత కూడా మనకు దక్కుతుందని, కరోనా సమయంలో రూ.7కోట్ల ఆర్థిక సాయం అందజేయడమే కాకుండా రాష్ట్రంలో దాదాపు 450 జర్నలిస్టుల కుటుంబాల్లో పింఛన్ అందజేసి వెలుగులు నింపామని టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) హెచ్`143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ అన్నారు. స్వరాష్ట్రానికై ఆంధ్రా యజమానుల చేతుల్లో నుంచి పెద్ద పదవులను సైతం కాదని బయటికి వచ్చి పోరాటం చేశామని, ఆంధ్రా పెత్తందారీ యూనియన్లతో ఒరిగేదేమీ లేదని, జర్నలిస్టుల ఇండ్ల స్థలాల

మిగతా 2లో...

## నూతన సంవత్సర వేడుకలకు పలు ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి... )

డిజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

**జిల్లా ప్రజలు పోలీసుల వారి సూచనలు**

డిసెంబర్ 31వ తేదీన టపాసులు, డీజేలు నిషేధం. నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని, ప్రభుత్వ, ప్రవేట్ ఆస్తులపై, రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బందులు కలిగించడం లేదా అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం మని హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం దుకాణాలను నిర్ణీతసమయంలో మూసివేయాలని, మైనర్లకు మద్యం అమ్మకూడదన్నారు సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. పై అంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2025 న్యూఇయర్ ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున ఎస్పీ రోహిత్ రాజు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

## రామాలయం కు ముక్కోటి శోభ

### విద్యుతు కాంతులతో వెలుగుతున్న భద్రాద్రి ఆలయం

*భద్రాచలం, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి )*

భూలోక వైకుంఠంగా విరాజిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిదేవస్థానంలో శ్రీవైకుంఠఏకాదశిప్రయుక్తఅధ్యయనోత్సవాలకు సమయం దగ్గరపడుతుంది. భద్రాద్రి ఆలయాన్ని అధికారులు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. విద్యత్ కాంతుల మధ్య దేదీప్యమానంగా ఆలయంతో పాటు ప్రాంగణాలు మెరిసిపోతున్నాయి. వైభవంగా ముక్కోటి ఏకాదశి ,తెప్పోత్సవం లను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికార్లు ఏర్పాట్లు చేస్తున్నారు.పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయ నోత్సవాల శోభను సంతరించుకుంది. స్వాగత ద్వారాలు.. విద్యత్ దీపకాంతుల్లో రామాలయ ప్రాంగణం వెలిగిపోతుంది. వైకుంఠమై దర్శనమిస్తోంది ఆలయం.

## తెలంగాణకై కొట్లాడింది టియూడబ్ల్యూజే మాత్రమే..

(మొదటి పేజీ తరువాయి... )

సమస్యను వదిలిపెట్టేది లేదని, సభ్యత్వ నమోదు చేసుకోండి...మేమంతా మీతోనే ఉంటామని అల్లం నాయరణ భరోసా నిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమం టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) హెచ్`143 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మహమ్మద్ షఫీ సమక్షంలో సోమవారం కొత్తగూడెంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అల్లం నారాయణ మాట్లాడుతూ..15ఏండ్లపాటు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రసాధనలో టియూడబ్ల్యూజే పాత్ర ఎంతో కీలకంగా ఉందన్నారు. తెలంగాణ బిల్లు అసెంబ్లీలో పాస్ చేయాలనుకున్నప్పుడు టియూడబ్ల్యూజే ప్రధాన భూమిక పోషించిందన్నారు. ఆంధ్ర పెత్తందారీ యూనియన్లతో ఒరిగేదేమీ లేదని, తెలంగాణ కోసం కొట్లాడింది.. పోరాడింది మన సంఘమేనని అన్నారు. జర్నలిస్టులకు రూ.42కోట్ల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడంతో పాటుగా కరోనా లాంటి విపత్కర సమయాల్లో రూ.10వేలు, రూ.20వేలు చొప్పున రూ.7కోట్ల ఆర్థిక సాయం కేవలం ఆధార్ కార్డు ద్వారా అందజేశామని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలో దాదాపు 450 కుటుంబాలకు పింఛన్ అందజేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపామన్నారు. రాష్ట్రంలో 20,300కు పైగా అక్రిడిటేషన్ కార్డులతో పాటు డెస్క్ జర్నలిస్టులకు సైతం అందజేసిన ఘనత కూడా మన సంఘానికే దక్కుతుందన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య తగ్గించడంతో పాటుగా, డెస్క్ జర్నలిస్టులను సైతం తొలగించేందుకు కుట్ర జరుగుతోందన్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు సంబంధించి ప్రత్యేక జీవో సైతం వచ్చిందని, కానీ సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ఆగిపోయాయని, ఇండ్ల స్థలాల సమస్యను వదిలిపెట్టేది లేదని, యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని, మన యూనియన్ లో సభ్యత్వం తీసుకోవాలని, తామంతా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ హజరే, రాష్ట్ర కోశాధికారి యోగానంద్, టెంజూ రాష్ట్ర అధ్యక్షులు విష్ణు, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కాగితపు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఐజేయూ సభ్యులు చంద్ర నరసింహారావు, గుర్రం రాజేష్, టెంజూ జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, జిల్లా కార్యదర్శి శ్రీహరి, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధమైన... పునాదులు వేస్తాం ...

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి ):*




సాంప్రదాయ బొగ్గు తవ్వకాలకే పరిమితమైన సింగరేణిని ఇతర వ్యాపార రంగాలలో విస్తరించేందుకు ప్రణాళిక బద్ధమైన పునాదులను ఏర్పాటు చేస్తామని సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్ & ప్లానింగ్, పా జి. వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజాజ్యోతి తో ముచ్చటించిన ఆయన పలు అంశాలను వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న పోటీ మార్కెట్ కు అనుగుణంగా సంస్థ బొగ్గు తవ్వకాలతో పాటు ఇతర వ్యాపార విస్తరణవైపు అడుగులు వేయాల్సిన అవశ్యకత ఎంతో ఉందని తెలిపారు. అందులో ప్రధానంగా పర్యావరణ అనుకూల విద్యుత్తు ఉత్పత్తి కోసం కేంద్రప్రభుత్వం అన్వేషిస్తు అమలుపరుస్తున్న అభ్యున్నత మార్గాలను సింగరేణి అనుసరిస్తుందని అన్నారు. ఇప్పటికే ధర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో సరిపడా సమర్థతను సాధించామని.., విండ్, పంపడ్ స్టోరేజ్, కార్బన్డయాక్సైడ్ వాయువు నుంచి మిథనల్ ఉత్పత్తి, సోలార్ విద్యుత్ ను బ్యాటరీ స్టోరేజ్ గా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కంపెనీ పారిశ్రామిక విభాగంలో కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించేందుకు "క్లీన్ ఎనర్జీ" వాడకమును ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ చర్యలు పర్యావరణానికి హానికరం కాకుండా స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తికి దోహదపడతాయని ఆశ భావం వ్యక్తపరిచారు. వాటికి అనుగుణంగా ప్రణాళిక బద్ధమైన నిర్ణయాలను తీసుకొని బలమైన పునాదులు ఏర్పాటు చేసే బాధ్యత తమపై ఉందని తెలిపారు. సింగరేణిలో మహిళ ఉద్యోగులను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా రెండు గనులను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామన్నారు. ఇలా ఏర్పాటు చేయడం ద్వారా మహిళ ఉద్యోగులలో శక్తి, సామర్థ్యాన్ని పెంచడంతోపాటు పోటీ తత్వాన్ని కూడా నెలకొల్పవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది వర్షపాతం ఎక్కువగా నమోదవడంతో ఇప్పటివరకు ఉత్పత్తి లక్ష్యానికి వెనుకంజులో ఉన్నామని, రాబోయే మూడు నెలలలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతూ లక్ష్యాన్ని చేరువవుతామన్నారు. సుమారు 34 రోజులపాటు ఓపెన్ కాస్ట్ గనులలో ఉత్పత్తి పూర్తిగా తగ్గిందన్నారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమం విషయంలో సింగరేణి ఎప్పుడు వెనకడుగు వెయ్యదని అన్నారు. ఆసుపత్రి విభాగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తో పాటు క్యాత లాబ్ పనులు కూడా శరవేగంగా నడుస్తున్నాయన్నారు. కొత్త గనుల అనుమతులు కొంత కలవరబెడుతున్నాయని, వచ్చే ఆర్థిక సంవత్సరం తొలినాళ్లలో నైని, వీకే 7, జేకే ఓసీలలో తవ్వకాలు మొదలు పెడతామని ధీమా వ్యక్తం చేశారు. సంస్థ వ్యాపార విస్తరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, మా సీఎండీ బృందం సైతం దీని కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఉద్యోగులకి పదోన్నతులు, బదిలీలు సమయానుసారం చేస్తున్నామన్నారు. కార్మికులు అధికంగా కష్టపడే తత్వాన్ని కోల్పోతున్నారని, దీనివల్ల సంస్థ మనుగడకే ముప్పు వాటిల్లనేపరిస్థితి ఎదురవుతోందని కలవర చెందారు. ఈ ధోరణిని ఉద్యోగులు మార్చుకొని ఉన్నచోటే కష్టించి పని చేస్తూ..సంస్థను అభివృద్ధి పథంలో నడిపియాలని కోరారు. మా సంస్థ అధికారులు నిరంతరం సింగరేణి అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, సాంకేతిక సమర్థత, వాతావరణ సమరస్యతపై అధికంగా దృష్టి సారిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి

**– ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి ):*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**- గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హనుమాన్ బస్తీకి చెందిన రాజుల సరోజిని రాజుల వెంకటేశ్వర్లు తన భర్త గుండె నొప్పితో చనిపోయారని సొంత ఇల్లు లేక కిరాయి ఇంటిలో ఉంటూ కిరాయి కట్టలేక కుటుంబం గడవడం కష్టంగా మారిందని పెన్షన్ కూడా రావడంలేదని తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యల నిమిత్తం హౌసింగ్ డిపార్ట్మెంట్ కు ఎండార్స్ చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గాజుల రాజాం బస్తి కి చెందిన మహేష్ శంకర్ కూలి పని చేసుకుని జీవిస్తున్నానని చాలీచాలని కూలీతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని తన భార్య చనిపోయిందని తనకు ప్రభుత్వం నుండి పెన్షన్ మంజూరు చేయించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం డిఆర్ డిఓకు ఎండార్స్ చేశారు.

చంద్రుగొండ మండలం తోకలగూడెం గ్రామానికి చెందిన బురుగు రామారావు తాను ఉపాధ్యాయ వృత్తికి సంబంధించి బిఈడి కోర్సు పూర్తి చేసి దీనికి సంబంధించిన ప్రిపరేషన్ లో ఉన్నానని ఆర్థిక ఇబ్బందుల వలన నేను ఏదైనా ఉపాధిని పొందాలనుకుంటున్నానని అందుకొరకు చంద్రుగొండ మండల పరిధిలో గల విద్యా సంస్థల్లో ఏదైనా ఉపాధిని కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన అధికారికి ఎండార్స్ చేశారు.

మణుగూరుకు చెందిన మాదాసు రిషిత తాను పదో తరగతి వరకు చదివి ఉన్నానని తన చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో తనకంటూ ఎవరూ లేక ఒంటరిగా జీవనం సాగిస్తూ చాలా దీనమైన పరిస్థితిలో ఉన్నానని తన పరిస్థితిని ఆలోచించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురుకులాల్లో హాస్టల్లో ఖాళీగా ఉన్న కుక్ / వాచ్మెన్ పోస్టులలో ఏదైనా ఒకటి ఇప్పించగలరని ఆర్ సి ఓ కి ఎండార్స్ చేశారు.

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో పశువులు విచ్చలవిడిగా రోడ్లమీద, పంట పొలాల్లో పంటను నాశనం చేస్తున్నాయని, రహదారులు వెంట వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారని మున్సిపాలిటీ పరిధిలో బందెల దొడ్డి నిర్వహణ చేపట్టాల్సిందిగా స్థానికులు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మున్సిపల్ కమిషనర్ మణుగూరుకు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మా దేహం ముక్కలైన.. ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం

## విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్.భూపేందర్

*భద్రాచలం టౌన్, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి )*

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం పట్టణ నాయకులు రవీంద్ర అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు .ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ, జూనియర్, డిగ్రీ కాలేజ్ , నందు ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యస్.భూపేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని అన్నారు .స్వాతంత్రం, ప్రజాస్వామ్యం,సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు అనంతరం స్వీట్లు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30వ తేదీన కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం ప్రాంతంలో 'అధ్యయనం – పోరాటం' అను నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందనీ. అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటికీ,నిర్బంధాలు ఎదుర్కొంటూ,ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ,నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికి , మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ, శాస్త్రీయ విద్యావిధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని అన్నారు . మా దేహాలు ముక్కలైన కానీ ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం



అనే నినాదంతో ముందుకు పోతుందని తెలిపారు.విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు, నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని దేశంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని విద్యారంగ సమస్యలను బాగుచేయలన్నారు.ఈ కార్యక్రమంలో రవీంద్ర, చందు వర్ధన్, ప్రశాంత్, కార్తీక్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్లలో కాపర్వైర్ మాయం

### ప్రభుత్వ ఖజానాకు గండి

### వరుసగా దొంగతనాలు. తప్పించుకుని తిరుగుతున్న దొంగలు

### పొలాల్లో దొంగతనాలను గుర్తించడం కష్టంగా మారిన వైనం

*జూలూరుపాడు, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి )*

జూలూరుపాడు మండల కేంద్రంలో రైతుల పొలాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్లలో ఉన్న కాపర్ వైర్లను దర్జాగా మాయచేస్తుంది ఓ ముఠా. వరుస దొంగతనాలతో ఇటు రైతులను అటు విద్యుత్ శాఖను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మండల వ్యాప్తంగా గంగారంతండా మాచిన్నపేట నరసాపురం పాపకొల్లు గ్రామాలలో పొలాల్లో ఉన్న ట్రాన్స్ఫర్లను టార్గెట్ చేస్తున్న కేటుగా ట్రాన్స్ఫార్మర్ లో ఉన్న కాపర్ వైర్ ను చోరీ చేసి మళ్లీ యధా విధిగా ట్రాన్స్ఫార్మర్లను మూతలు వేస్తున్నారు ఆ విధంగా చేయడంలో రైతులు నీరు పెట్టడానికి వెళ్ళినప్పుడు ఓటర్ ఆన్ కాకపోవడంతో సమస్యలు అప్పుడు తెలుస్తున్నాయి మోటర్ ఎందుకు ఆన్ కావడం లేదు తెలియక స్థానికంగా ఉన్న విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు ట్రాన్స్ఫార్మర్ల వద్దకు వెళ్లి చూస్తే తప్ప కాపర్ చోరీకి గురి అయిన విషయం తెలియడం లేదు ట్రాన్స్ఫార్మర్లు పొలాల్లో ఉండడం రాత్రి సమయాల్లో ఎవరు అక్కడికి వెళ్ళకపోవడం ట్రాన్స్ఫార్మర్లను గద్దెలపై ఏర్పాటు చేయడంతో గద్దలెక్కి దర్జాగా కాపర్ వైర్ ను చోరీ చేస్తున్నారు పొలాలు దూరంగా ఉండడం,రాత్రి సమయాలో దొంగతనాలను చేయడంతో వారిని పట్టుకోవడం రెండు శాఖలకు ఇబ్బందిగా మారింది దీంతో చేసేది ఏమీ లేక రైతులు ఫిర్యాదులు ఇస్తున్నారు కాపర్ వైర్లు ఎత్తుకు వెళుతున్న వారిని పట్టుకోవడం కష్టంగా మారింది కాపర్ వైర్ ను దొంగలించడం ఈజీగా ఉండడంతో పైగా కాపర్ కు మార్కెట్లో రేటు ఉండడంతో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు అయితే ఒక్కొక్క ట్రాన్స్ఫార్మర్ లో 20 నుంచి 40 వేల రూపాయల వరకు విలువ చేసే కాపర్ వైర్ ఉంటుంది అయితే కేటుగాళ్లు మాత్రం రెక్కీ నిర్వహించి ఎక్కేందుకు వీలుగా ఉన్న ట్రాన్స్ఫర్లను టార్గెట్ చేస్తున్నారు అయితే రైతులు ఫిర్యాదుతో విద్యుత్ అధికారులు ఫిర్యాదులు ఇస్తున్నారు మళ్లీ రైతులకు ట్రాన్స్ఫార్మర్లు పునరుద్ధరించడానికి ఒక్కొక్క ట్రాన్స్ఫార్మర్ కు 40 నుంచి 50 వేల వరకు ఖర్చవుతుందని అంటున్నారు విద్యుత్ అధికారులు అయితే ఇప్పటివరకు మండల వ్యాప్తంగా పది నుంచి 14 ట్రాన్స్ఫార్మర్ల వరకు చోరీకి గురి అయినట్లు తెలుస్తోంది కానీ ఇప్పటివరకు దొంగలను కనిపెట్టడం కష్టంగా మారింది.

# ప్రజల మనిషి ఆజ్గర్, న్యూ డెమోక్రసీ

*గుండాల. ప్రజా జ్యోతి. 29.*



కొందరు ప్రజల కోసం పుడతారని అందులో అస్గర్ ఒకడని న్యూ డెమోక్రసీ నాయకులు తుపాకుల నాగేశ్వరరావు ముక్తి సత్యం అన్నారు గుండాల లో మృతి చెందిన అస్గర్ భౌతిక గాయాన్ని పరామర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ గుండాలలో గ్రామ కమిటీ నుండి మండల స్థాయి వరకు అనేక నాయకత్వంలో పనిచేసే ప్రజల కోసం అనునిత్యం పోరాడి ప్రజల పక్షాన నిలిచేవాడని న్యూడెమోక్రసీ అజ్ఞాత దళాలను కాపాడుతూ ప్రజల కోసం పనిచేసిన అజ్గర్ను ప్రజలు మరువలేరని వారన్నారు ప్రజల సంక్షేమం కోసం




అనునిత్యం పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడే వాడని వారు అన్నారు అస్గర్ మూర్తి మరువలేనని వర్కున రూ. సబ్ డివిజన్ నాయకులు కోరం సీతారాములు వ్యాసాలకు వెంకన్న మానాల ఉపేందర్ పెంటన్న తదితరులు భౌతిక గాయాన్ని ఎర్ర జెండాతో కప్పి నివాళులర్పించా ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు మీసం కృష్ణ ప్రజాపన్న నాయకులు బికోజి శంకర్ తెల్లం రాజు తదితరులు పాల్గొన్నారు

# నల్గొండ సభకు భారీగా తరలి వెళ్లిన సిపిఐ శ్రేణులు

*ఆళ్ళపల్లి. డిసెంబర్30. ప్రజా జ్యోతి*

భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఉద్యమాల పురిటిగడ్డ నల్గొండలో నిర్వహించిన బహిరంగసభకు ఆళ్ళపల్లి మండలం నుండి భారీగా తరలి వెళ్లిన సిపిఐ శ్రేణులు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య మాట్లాడుతూ..పేదవాడు ఉన్నంతవరకు సిపిఐ పార్టీ ఉంటుందని ప్రతి పేదవానికి ఉచిత గూడు. విద్య ఉచిత వైద్యం పనికి తగ్గ వేతనం అందించే వరకు కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని. ప్రతి పేదవానికి అన్ని సౌకర్యాలు సాధించడమే సిపిఐ లక్ష్యం అని వారు అన్నారు. అధికారం లేకపోయినా 100 సంవత్సరాలు పేదలతో ఉండి పోరాడుతూనే పార్టీ ఉన్నదని వారు తెలిపారు. ఎన్నో పార్టీలు పుట్టి అధికారం అనుభవించి అధికారం కోల్పోయిన తర్వాత




ఆ పార్టీ లు కాలగర్భంలో కలిశాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఆళ్లపల్లి మండల కార్యదర్శి గోగ్గల కృష్ణయ్య, గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ ,సహాయ కార్యదర్శులు కొమరం హనుమంతరావు, వజ్జ పగడయ్య, సిపిఐ మండల నాయకులు ఎస్కే రహీం సురేందర్ వెంకటేశ్వర్లు శ్రీరామ్ సమ్మయ్య శివ కృష్ణ సూర్యనారాయణ కండె రాంబాబు రామ్మూర్తి చారి మల్లయ్య సాదిక్ తదితరులు పాల్గొన్నారు

# మాలలు ఉద్యమానికి సిద్ధం కండి

### పిలుపునిచ్చిన మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్

*అశ్వాపురం డిసెంబర్ 30 ప్రజా జ్యోతి*



భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా జరుగుతున్నటువంటి చర్యలను అంబేద్కర్ వాదులైన మాలలు ఉపేక్షించబోరని పినపాక నియోజకవర్గ మాల జన సమితి అధ్యక్షుడు చెట్టి సురేష్ తెలియజేసారు.. ముఖ్య కార్యకర్తల సమావేశం డిసెంబర్ 30న సోమవారం అశ్వాపురం మండలం కాల్వ బజార్లో సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో చెట్టి సురేష్ మాట్లాడుతూ దేశంలో దళితుల కోసం పోరాటం చేసిన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ వ్యక్తి కాదు ఆయన ఒక శక్తి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఏర్పాటు చేశారు. ఆ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరగబోతుందని దీనిని ఎదుర్కోవటానికి మనమంతా ఒక్కటై సిద్ధంగా ఉండాలని రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాల జన సమితి నాయకులు జూపల్లి ధ్రువ కుమార్. చెట్టి మనోజ్. కరకపెల్లి డేవిడ్. చెట్టి మల్లేష్ బత్తుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవీలాల్ నాయక్ నియామకం



*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి )*

కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా పాండురంగపురానికి చెందిన దేవీలాల్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని ఎస్టీ సెల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవి అందజేశారు. దేవిలాల్ నాయక్ మాట్లాడుతూ.. గతంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చాలా చురుకుగా పనిచేయడం జరిగిందని, అదేవిదంగా గతంలో టీపీసీసీ గా రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రైతుల పక్షనా, నిరుద్యోగుల పక్షనా, విద్యార్థుల పక్షనా, రాస్తారోకోలు, ధర్నా కార్యక్రమాలు చేయడం జరిగిందని దాని ఫలితంగానే ఇవాళ తనకు ఈ పదవి దక్కిందని తెలియజేశారు. ఈ పదవి తనపై ఎంతో బాధ్యతను పెంచిందని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాడానికి ఆహర్నిశలు కష్టపతానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, వైరా నియోజకవర్గం శాసన సభ్యులు రాందాస్ నాయక్, పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లయ్య నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవి లకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతుబంధు తీసుకుంటున్న గిరిజన రైతులకు పట్టాలు జారీ చేయండి

*టేకులపల్లి, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి:*

మండలంలోని రామచంద్రునిపేట గ్రామానికి చెందిన గిరిజన రైతులు రైతు బంధు తీసుకుంటున్న రైతులకు పట్ట పుస్తకాలు ఇవ్వాలని బేతంపూడి పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు కోరారు. సుమారు 58 మంది రైతులకు అటవీ హక్కుల చట్టం కింద పోడు పట్టా ఇవ్వకుండా నెంబర్ కేటాయించడంతో వారందరికీ రైతుబంధు వస్తుందనీ అందరి రైతుల లాగే పోడు పట్టా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా అటవీశాఖ అధికారులు ఈ మధ్య పట్టాలు లేవని అవి అటవీ భూములంటూ రైతుల్ని వేధిస్తున్నారని సోమవారం ఐటిడిఏ అధికారికి రైతులతో కలిసి విన్నవించారు. ఉన్న ఆధారాల ప్రకారం పోడు పట్టాలు ఇచ్చి గిరిజన రైతులకు న్యాయం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అటవీ హక్కుల కమిటీ ఆమోదం పొంది నెంబర్ కూడా కేటాయించారని, అందుకే వారందరికీ రైతుబంధు వస్తుందని తెలిపారు. అటవీ అధికారుల వేధింపులు లేకుండా చేయాలనీ ఆయన కోరారు.



# దాహం తీర్చండి మహాప్రభో...



**బూర్గంపహాడ్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**

గోదావరి నది తీరాన ఉన్నటువంటి ఇరవెండి గ్రామ ప్రజలకు మంచినీరు లేక విలవిలలాడుతున్నారు. గత రెండు రోజుల నుండి మంచి నీళ్లు లేక గ్రామస్తులు అదే గ్రామంలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ నుండి వెలువడే వేస్ట్ వాటర్ ను తమ అవసరాల నిమిత్తం పోటీపడుతూ తీసుకెళ్లే పరిస్థితి ఏర్పడింది. పక్కనే గోదావరి నది మరో వైపు ఐటిసి దత్తత గ్రామంగా ప్రకటించిన ఇరవెండి గ్రామ ప్రజలకు దాహం తీర్చే నాధుడే లేకపోయాడు. పంచాయతీ కార్మికులు గత రెండు రోజుల నుండి పెండింగ్లో ఉన్నటువంటి జీతాలు చెల్లించాలని నిరసన కార్యక్రమం చేపట్టగా ప్రభుత్వ మిషన్ భగీరథ నుండి వచ్చే మంచినీరు సైతం ఆగిపోయింది. వ్యవసాయ పనుల నిమిత్తం రోజు వారి కూలీలుగా పని చేస్తూ సాయంత్రానికి ఇంటికి చేరుకొని నీటి సమస్యతో బాధపడుతూ జీవనం కొనసాగించడం తీరని వ్యదగా మారింది. ఇకనైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నీటి సమస్యను తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా క్రిస్మస్ ఆరాధన




**టేకులపల్లి, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి:**

మండలంలో అన్ని గ్రామాల నుండి పాస్టర్స్, సిస్టర్స్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ సందర్భంగా ఇచ్చిన కానుక విందును సోమవారం జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో పాస్టర్ బి.జాన్ రాజ్ ప్రెసిడెంట్, పాస్టర్ జి.రాజు, రామ్ చందర్, వైస్ ప్రెసిడెంట్. పాస్టర్ టి బోయాజ్ జనరల్ సెక్రెటరీ, పాస్టర్ పి అబ్రహం జాయింట్ సెక్రెటరీ. పాస్టర్ డి హానోకు కోశాధికారి. పాస్టర్ బి దేవరాజ్ కార్యవర్గ సభ్యులు సీనియర్ పాస్టర్ దావీదు, పాస్టర్ వాగబోయిన మార్కు, రెడ్డయ్య కమలాకర్ అబ్రహం దానియేలు సుమంత్ పాల్ సిమోన్ పేతురు మార్క తిమోతి మోసే ప్రేమ రాజ్ జాన్ ఫిట్టర్ స్టీవెన్ శ్యాంబాబు రాజ్ కుమార్ సిస్టర్ స్వతంత్ర మేరీ సోనీ సారా కుమారి లుదియా తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి

**ఇల్లందు, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అసంఘటిత కార్మిక సంఘం ఐఎన్టియుసి యూనియన్ ఇంచార్జి గోచికొండ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఇల్లందు ఏరియాలోని సిహెచ్పి వార్ఫ్ లోడింగ్ లో పనిచేస్తున్న రైల్ వే కాంట్రాక్టు ఉద్యోగులతో ఐఎన్టియుసి సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు అండ్ హాఫ్ లోడింగ్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో పిట్ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు తమ యూనియన్ సెక్రటరీ జనరల్, కనిస వేత్తనాల సలహా బోర్డు ఛైర్మన్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఇల్లందులో పని చేస్తున్న అసంఘటిత, హాఫ్ లోడింగ్ కార్మికులకు ఐఎన్టియుసి అండగా ఉంటుందని, వారికి రావాల్సిన హక్కులు, వేతనాల పెంపు కోసం కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మరో కొన్ని రోజుల్లో వీరికి కోల్ ఇండియాలో ఉన్న వేతనాలను ఇప్పించేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. కనీస వేతనం రూ. 22 వేలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నామని జనక్ ప్రసాద్ చెప్పారన్నారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్డి. మహబూబ్, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొన్నారు.



# గ్రేస్ సర్వీస్ సొసైటీ సేవలు అద్భుతం

**కొత్తగూడెం / లక్ష్మీదేవిపల్లి డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)**




సమాజంలో నిస్సాయతకు గురైన ప్రజలను అక్కున చేర్చుకొని వారి సంక్షేమం కోసం కృషి చేయడం శక్తి మేరకు సహాయ సహకారాలు అందించడం గ్రేస్ సర్వీస్ సొసైటీ ఇన్చార్జ్ కే మణమ్మ, సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని ఎస్ విజయభాస్కర్ రెడ్డి సీనియర్ న్యాయవాది అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం లెప్రసీ కాలనీలో ఉన్న 150 నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందించడం ఎంతో శుభ పరిమాణం అని అన్నారు. పేరుకే నిరుపేదలైన స్వచ్ఛమైన మనసు కలవారని కుటుంబాల్లో ధనం లేకపోయినా గొప్పదనంతో బతుకుతున్న నిరుపేదలకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో వారిని ఆదరించటం ఎంతో గర్వకారణం అని అన్నారు. మణెమ్మ తన జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేశారని ఆమె ఆర్థికంగా ఎదగలేక పోయిన నిరుపేద ప్రజల కోసం అనునిత్యం కృషి చేస్తున్నారని ఆమె సేవలను కొనియాడారు. లెప్రసి కాలనీలో ఉన్న 150 మంది కుటుంబాలకు దుప్పట్లు నిత్యవసర సరుకులు బియ్యంతో పాటు అన్నిరకాలుగా వస్తువులు అందించడం గర్వించదగ్గ విషయం అన్నారు. దీంతో పాటు లెప్రసీ కాలనీ ఉన్న కుటుంబాల్లో ఉన్న పిల్లలకు చలికాలంలో సేదా దీరే దుప్పట్లతో పాటు పౌష్టికాహారాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నిరుపేదల కళ్ళలో ఆనందాన్ని నింపిన గ్రేస్ సొసైటీ సర్వీస్ సేవలు నిత్యం నిరుపేద గుండెలలో నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకత్వం వహించిన కే పీటర్ పాల్ అతిథులుగా పాల్గొన్న, కార్యాలయ సిబ్బంది మురళి, రెడ్డి రమేష్ సతీష్, పాల్గొన్నారు.

# నెహ్రూ కప్ లో చింతూరు, కుంట జట్ల విజయం

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి)**

భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతీదేవి స్మారక 29వ నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో మంగళవారం నాడు చింతూరు లెవెన్, కుంట జట్లు విజయం సాధించాయి. ముందుగా ఉదయం చింతూరు లెవెన్ జట్టు, భద్రాచలం బెస్ట్ క్రికెట్ అకాడమీ జట్టుపై 17 పరుగుల తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన చింతూరు లెవెన్ జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 110 పరుగులు చేశారు. 111 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన బెస్ట్ క్రికెట్ అకాడమీ జట్టు 15వ వార్లలో 7 వికెట్లు కోల్పోయి 93 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో బీట్ లెవెన్ భద్రాచలం జట్టుపై కుంట లెవెన్ జట్టు 33 పరుగులు తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన కుంట లెవెన్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసింది. 152 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన బీట్ లెవెన్ జట్టు 14 ఓవర్లలో 118 పరుగులు మాత్రమే సాధించి ఓటమిపాలయ్యారు. కుంట లెవెన్ జట్టులోని చందర్ నాయక్ 7 ఫోర్లు 1 సిక్స్ సాయంతో 35 బంతుల్లో 52 పరుగులు చేశారని



నెహ్రూ కప్ టోర్నమెంట్ ఫౌండర్లు తోట మల్ల బాలయోగి, వాతాడి దుర్గాఅశోక్, నిర్వాహక అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాసరావు, కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కోశాధికారి కుంచాల సదానందం, టోర్నమెంట్ కన్వీనర్ ఎస్ కే సలీం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, సభ్యులు బాలమురళి, ఉదయ్, విద్యాసాగర్ లు తెలియజేశారు.

# ఎస్టీ కార్పొరేషన్ లోన్ లను వెంటనే మంజూరు చేయాలి

### సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్

**లక్ష్మీదేవిపల్లి డిసెంబర్ 30 ప్రజాజ్యోతి :–**

సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన ఎస్టీ కార్పొరేషన్ లోన్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ సోమవారం ప్రజావాణిలో మెమోరడం ఇవ్వడం జరిగింది. ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ఎస్టీ కార్పొరేషన్ 2021 నుండి 2024 వరకు గిరిజన ఎస్టి కార్పోరేషన్ లోన్లు వెంటనే మంజూరు చేయాలని చెప్పడం జరిగింది. ఎంపీడీవో ఆఫీసు చుట్టూ, బ్యాంక్ అధికారుల చుట్టూ తిరుగుతూ కన్సల్ట్ ఇచ్చిన తర్వాత కూడా గిరిజన ప్రజలకు ఇబ్బంది పెట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా గిరిజన ఎస్టీ కార్పొరేషన్ లోన్ లను



మంజూరు చేయాలని లేనిపక్షంలో ఐటిడిఏ ఆఫీస్ ముందు గిరిజనులతో దీక్ష చేస్తామని ఐటీడీఏ కార్యాలయం ముట్టడిస్తామని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవిలాల్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య కుమార్ నాయక్ విద్యార్థి భాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ శ్రీనివాస్ నాయక్ టేకులపల్లి మండల అధ్యక్షుడు ధారావత్ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు రూ.1.71 కోట్ల ఆదాయం

**భద్రాచలం, డిసెంబరు 30, (ప్రజాజ్యోతి ):**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి రూ.1,71,20,321 హుండీ ఆదాయం లభించింది. సోమవారం ఆలయంలో హుండీలను తెరిచి ఆలయ ఆవరణలో చిత్రకూట మండపంలో లెక్కింపు నిర్వహించారు. ఇందులో రూ. 1,71,20,321 నగదు, 92 గ్రాముల బంగారం, ఒక కేజీ 435 గ్రామలు వెండి లభించింది. అలాగే 929 అమెరికన్ డాలర్లు, 185 ఆస్ట్రేలియన్ డాలర్లు, సింగపూర్ 12 డాలర్లు, కెనడా 20 రిగ్నేట్స్, ఇంగ్లాండ్ కు చెందిన ఐదు పౌండ్లు లభించాయి. 10 యూరోలు, థాయిలాండ్ కు చెందిన 20 బట్స్, మలేషియాకు చెందిన 20 రిగ్నేట్స్ లభించాయి. హుండీలను చివరగా నవంబరు 7న లెక్కించారు. మళ్లీ 53 రోజుల అనంతరం హుండీలను తెరిచి లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి





**ఇల్లందు, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి:**

ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను సూచించారు.సోమవారం ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఇల్లందు రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్, ఆటో డ్రైవర్లు, డిజే నిర్వాహకులతో డిఎస్పి పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు ఘర్షణలకు వెళ్ళవద్దని హెచ్చరించారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనాలపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ర్యాష్, ట్రిపుల్ రైడింగ్ ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇల్లందులో పలు చోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. నూతన సంవత్సర వేడుకలను ఎవరి ఇళ్లల్లో వారు ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. డిజే, బాణసంచా కాల్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దన్నారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు సత్ప్రవర్తనతో ఉంటే వారిపై ఉన్న రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ తొలగించడం జరుగుతుందన్నారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు క్షణికావేశంలో చేసిన తప్పులను మరల చేయవద్దని ఎన్నికలు, డిసెంబర్ 31వ తేదీ, దసరా, గణేష్ నిమజ్జన సమయాల్లో వినిపించి హెచ్చరించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై నిఘా ఉంటుందని, 3 సంవత్సరాలు సత్ప్రవర్తనతో ఉంటే షీట్స్ తొలగించడం జరుగుతుందని పేర్కొన్నారు. గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎక్కడైనా గంజాయి అమ్మకాలు, రవాణా జరుగుతే తప్పనిసరిగా పోలీసు వారికి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. ఆటోలలో సంచరించే వారి పట్ల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా అనుమానం వస్తే 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. డిజే సౌండ్స్ కు ఎలాంటి అనుమతులు లేవని, నిర్వాహకులు సైతం సహకరించాలన్నారు. 2024లో ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలో క్రైమ్ రేట్ తగ్గడం జరిగిందని, 2 హత్య కేసులు మాత్రమే నమోదు అయినట్లు తెలిపారు. 498 (వరకట్నం) కేసులు బాగా పెరిగినట్లు, దొంగతనాలు జరిగిన ఘటనలో 60శాతం రికవరీ చేశామన్నారు. ఎన్డిబిఎస్ కేసులలో అనుమానస్పద ఇండ్లలో తనిఖీలు చేయడం జరుగుతుందని, పిడిఎస్ రైస్ రవాణాపై నిఘా పెట్టి కేసులను నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 13 ఏళ్ళు అజ్ఞాతంలో ఉన్న ఎన్డి పార్టీకి చెందిన పూనెం రమేష్ ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐలు సూర్య, నాగుల్ మీరా, సందీప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో పాత వీడియోలను వైరల్ చేస్తే కఠిన చర్యలు

**ఇల్లందు, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి:**



సోషల్ మీడియాలో పాత వీడియోలను వైరల్ చేస్తూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ ఎన్. చంద్రభాను హెచ్చరించారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత 2 రోజుల నుండి సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతుందని, ఆ వీడియోలో చూపించిన ఘటన 2023 ఆగస్టు 30వ తారీఖున జరిగిందన్నారు. ఆ రోజున ఈసం లక్ష్మణ్, వారి స్నేహితులు కలిసి కారేపల్లి ప్రాంతంలో ఒక వ్యక్తిని కొడుతున్నట్టుగా వీడియో తీసుకోవడం జరిగిందని, ఈ వీడియో సుమారు ఒకటిన్నర సంవత్సరం క్రితం చిత్రీకరించిందని తెలిపారు. మందా శ్యాం కుమార్ అనే వ్యక్తి ఈ రోజు సోషల్ మీడియాలో అట్టి వీడియో గురించి పోస్ట్ చేస్తూ ఆ సంఘటన మా స్నేహితుల మధ్య సరదాగా తీసుకున్న ప్రాంక్ వీడియోగా చెప్పడం జరిగిందని, కొంత మంది వ్యక్తులు కావాలని అతని మీద, అతని తమ్ముడైన ఈసం లక్ష్మణ్ ను రాజకీయ పరంగా ఇబ్బంది పెట్టాలని, రాజకీయంగా వారికి ఎదుగుదల లేకుండా చేయాలని, వారి మధ్య విభేదాలు సృష్టించే విధంగా తిరిగి వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగుతుందన్నారు. సెల్ఫీ వీడియో ద్వారా వివరించాడని, ఎవరైనా ఇలాంటి వీడియోలు పోస్ట్ చేసినా, సోషల్ మీడియాలో వైరల్ చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పాత్రికేయ సభ్యత్వ నమోదులో పాల్గొన్న ప్రజాప్రెస్ క్లబ్ సభ్యులు



**దమ్మపేట, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి);**

ప్రముఖ పాత్రికేయ రాష్ట్ర సంఘం టియుడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమం లో దమ్మపేట ప్రజాప్రెస్ క్లబ్ చైర్మన్ ఎస్ కే దస్తగీర్ తన క్లబ్ సభ్యుల తో కలసి పాల్గొన్నారు. ఈ క్రమంలో టియుడబ్ల్యూజే సభ్యత్వాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులకు అందజేసి పాత్రికేయ విధులపై అల్లం నారాయణ దిశా నిర్దేశనం చేశారు. పాత్రికేయులకు విధులకు ఆటంకం కలిగించి, హక్కులకు భంగం కలిగించే వారు ఎంతవారైన టియుడబ్ల్యూజే అండగా ఉంటుందని ఈ సందర్భంగా నారాయణ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సంఘం జిల్లా నాయకులు కాళోజి శ్రీనివాసరావు, ఎండీ షఫీ తధితరులు పాల్గొన్నారు.

## సెల్ఫోన్ కొనివ్వనందుకు ప్రాణాలు తీసుకున్న యువకుడు

**జూలూరుపాడు, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి )**



మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఇల్లంగి సాకేత్ (21 ) తన స్నేహితులందరూ మంచి మంచి సెల్ ఫోన్లు వాడుతున్నారని తనకు మంచి సెల్ ఫోన్ కావాలని తండ్రిని అడిగాడు అయితే ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం బాగాలేదని కొన్ని రోజులు ఆగిన తర్వాత కొని ఇస్తానని తండ్రి సంగీతరావు చెప్పాడు. అయితే ఫోన్ కొనివ్వలేదని మనస్థాపానికి గురైన సాకేత్ సోమవారం ఉదయం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో తల్లిదండ్రులు కన్నీటీ ప ర్యంతమయ్యారు. ఈ విషయమై జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో తండ్రి సంగీత రం ఫిర్యాదు ఇవ్వగా ఎస్సై బాధావత్ రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర తెలిపిన ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి

### చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు.

**దమ్మపేట, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి);**

మండల ప్రజలకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు దమ్మపేట పోలీసుశాఖ తరుపున ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర, సంక్రాంతి వేడుకలు ప్రజలందరూ తమ, తమ కుటుంబాలతో సంతోషంగా జరుపుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఎవరైనా వ్యక్తులు ఈ నూతన సంవత్సర సంక్రాంతి పండుగల వేడుకలలో అధిక శబ్దాలతో డిజేలు పెట్టడం, కోడిపందాలు, పేకాట స్థావరాలు నిర్వహించడం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ క్రమంలో డిసెంబర్ 31 రాత్రి 10 గంటల తరువాత ఎవరు కూడా రోడ్ల మీద బైకులతో విన్యాసాలు చేయటం కానీ, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాని, నూతన సంవత్సర రోజుకు గాను ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే సంక్రాంతి పండగ సందర్భంగా కూడా మండలంలో స్పెషల్ టాస్కోర్స్ టీంలు ఏర్పాటు చేసి నిఘా ఉంచడం జరుగుతుంది, కావున మండల ప్రజలందరూ ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయకుండా పోలీస్ వారికి సహకరించవలసిందిగా కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలపాలకు ఎవరైనా పాల్పడితే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు.

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు

**టేకులపల్లి, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి:**



నూతన సంవత్సన వేడుకలకు యువకులు, గ్రామస్తులు సిద్ధమవుతున్నారు. పార్టీలు చేసుకునేందుకు యువత వివిధ ప్లాన్లు వేసుకుంటున్నారు. కాగా.. ఈ వేడుకలకు సంబంధించి పోలీసులు పలు ఆంక్షలు విధించారు. సోమవారం టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ మాట్లాడుతూ న్యూఇయర్ వేడుకలను రాత్రి ఒంటి గంట వరకు ముగించాలన్నారు. కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టబోతున్నామని, ఈ క్రమంలో డిసెంబర్ 31 రోజున చాలా జాగ్రత్తగా ఉండాలని, లేదంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికే చాలామంది కొత్త సంవత్సర వేడుకలకు ప్లానింగ్ చేసుకుంటున్నారని, ఎక్కడికి వెళ్లాలని, ఏమీ చేయాలని ప్రోగ్రామ్స్ ఫిక్స్ చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఎలాంటి ఘర్షణలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న తరుణంలో వేడుకలు నిర్వహించేవారు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ఏర్పాటు చేశామన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే తేదీ ని పొడిగించాలి

### పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల డిమాండ్ చేశారు

**టేకులపల్లి, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి:**



టేకులపల్లి మండలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వే తేదీ ని పొడిగించాలి డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెట్టిన ప్రజాపాలన లో దరఖాస్తులు పెట్టుకున్న వారికి అనేక ఇబ్బందులు వస్తున్నాయి అని వారు ఆరోపించారు. ఇందులో అనేక మంది పేర్లు మిస్ అయ్యాయని యాప్ లో కూడా ఇంటి పేర్లు తప్పుగా ఉన్నాయి అని వారు ఆరోపించారు. వాటిని సరిచేయలాని అదే విధంగా ఆడిట్ చేసిన తరువాత రీఎడిటింగ్ ఆప్షన్ లేకపోవడం వల్ల దరఖాస్తుదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్లైన్ వేసే విధానంలో ఉన్నటువంటి లోపాలను వాళ్ళ పేర్లు ఎంటర్ కానీ వారి కోసం నూతన దరఖాస్తులను పెట్టుకొని అవకాశం ప్రభుత్వం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వాటి కోసం వెంటనే తహశీల్దార్, యం. పి. డి. ఓ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

## మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**చంద్రుగొండ, ప్రజా జ్యోతి (డిసెంబర్ 30):**

చంద్రుగొండ మండలం మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ను ఎంపీడీవో అశోక్, ఏవో వినయ్ లు సోమవారం ఆవిష్కరించారు. అయ్యన్నపాలెం ఎస్సార్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం వక్తలు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలన్నారు. మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రామిశెట్టి సైదయ్య, ప్రధాన కార్యదర్శి వెలగల మధు, సభ్యులు రంగశెట్టి రాము, అంచె కృష్ణ, పూసల లక్ష్మీపతి, శెట్టిపల్లి కృష్ణయ్య, గాజుల ప్రసాద్, ఆళ్ల శ్రీనివాస్, ఆకుల రాంబాబు, పులి సత్యం, భూపతి రమేష్, ఆకుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ



**ములకలపల్లి, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి:**

మండలంలోని తిమ్మపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో కొనుగోలు చేసిన సైకిళ్లను సోమవారం తిమ్మపేట పూర్వ నివాసి తాండ్ర వెంకట కృష్ణారావు చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ సెక్రటరీ జలగం చంద్రశేఖర్, సభ్యులు మధుసూదన్, గ్రామ పెద్దలు కాంతారావు, భాస్కర్, జోగయ్య, ఉపాధ్యాయులు నిర్మల, సురేష్, ప్రశాంత్, ముత్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ములకలపల్లి, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి:**

ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సూర్య అధ్యక్షత న మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల ఎస్ఎఫ్ఐ అధ్యక్షురాలు కిసరి స్వాతి ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి , సూర్య, భగత్ సింగ్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ 1970 డిసెంబర్ 28 నుండి 30వ తేదీల్లో కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రం ప్రాంతంలో 'అధ్యయనం – పోరాటం' అనే నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో 11 మంది సభ్యులతో ఏర్పడిన విద్యార్థి సంఘం నేటికి 55 సంవత్సరాలు అయ్యిందన్నారు. సంఘం ఏర్పడిన నాటి నుంచి విద్యార్థుల పక్షాన నిలబడి, సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయమన్నారు. ప్రభుత్వ దాడులు, నిర్బంధాలు, కేసులు ఎదుర్కొంటూ, శాస్త్రీయ విద్యావిధానం కోసం వెనక్కు తగ్గకుండా ఎస్ఎఫ్ఐ విద్యార్థుల పక్షాన పోరాటాలు సాగిస్తున్నది అని అన్నారు. మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో , ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సోహెల్, శృతి, అమృత, దివ్య, అంజలి ,శైలజ, కేజియాప్రెమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిపై దాడి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

### సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు

**ములకలపల్లి, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి:**

రంగారెడ్డి జిల్లా తుర్కగూడ ప్రధాన ఉపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మాధారం గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా తుర్కగూడ లో దళిత ప్రధానోపాధ్యాయుడిపై దాడికి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ప్రదమైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయుల పై ఉపాధ్యాయులపై ఆర్ఎస్ఎస్, బిజెపి మూకలు దాడులకు పాల్పడటం సరైంది కాదన్నారు. లెక్కలు చేయలేదని విద్యార్థిని నిలబెట్టినందుకు ఉపాధ్యాయుడిపై దాడికి పాల్పడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఉపాధ్యాయుడు పై దాడికి పాల్పడిన ఆర్ఎస్ఎస్, బిజెపి మూకలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధన లక్ష్మి, జ్యోతి, రమాదేవి, మాణిక్యమ్మ, నాగలక్ష్మి, ఈశ్వరి, పద్మ పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం, డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి ):**



గిరిజన గ్రామాలలో ఉదయం పూట దట్టమైన పొగ మంచు కమ్ముకుంటున్నందున గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో చదివే గిరిజన విద్యార్థినీ విద్యార్థుల పట్ల వార్డెన్, హెచ్ఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉదయం పూట పిల్లలు బయటికి వచ్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్ లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, మరియు జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుటకు శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు, పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. కామేపల్లి మండలం గోవిందరావుపేట గ్రామం కు చెందిన జీవన్ రావు ఫ్యాకల్టీ ఉద్యోగం ఇప్పించుట కొరకు, ఆళ్లపల్లి మండలంకు చెందిన లక్ష్మీనారాయణ బోరువెల్ ఇప్పించుట కొరకు, కొత్తగూడెం కు చెందిన వసంత జీవనోపాధికి ఉద్యోగం ఇప్పించుట కొరకు, టేకులపల్లి మండలం చెందిన గ్రామస్తులు త్రీఫేస్ కరెంట్ తమ పొలాలకు ఇప్పించుట కొరకు, చంద్రుగొండ మండలం కు చెందిన నరేష్ పోడు పట్టాలు ఇప్పించుట కొరకు, అశ్వరావుపేట మండలం లచ్చి గూడెం కి చెందిన జోగారావు సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, కరకగూడెం కు చెందిన వెంకన్న పెళ్లిళ్లకు డెకరేషన్ సామాన్లు ఇప్పించుట కొరకు అర్జీలు పెట్టుకున్నారని అని అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏవో సున్నం రాంబాబు, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్ ,ఏపీఓ పవర్ ఏఇ మునీర్ పాషా, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, కొండరెడ్ల విభాగం అధికారి మనిధర్, మేనేజర్ ఆదినారాయణ, వివిధ విభాగాలకు చెందిన, నరేందర్, జోగారావు, నవ్య శ్రీ, మమత తదితరులు పాల్గొన్నారు.

## ఏడవ దశ కేటీపీఎస్ కార్మికులకు సమస్యల పై వినతి పత్రం

**పాల్వంచ, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి )**

కేటీపీఎస్ ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర గారిని (టి ఈ ఈ 1104 )యూనియన్ తరపున పలు సమస్యల మీద వినతి పత్రం అందజేయడం జరిగినది, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏడవ దశలో పి ఎల్ ఎఫ్ కార్మికులకు ఇవ్వవలసిందిగా కోరడం జరిగినది మరియు కేటీపీఎస్ కాలనీ నందు గల రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి, వాటిని రోడ్లు వేయవలసిందిగా కోరినాము మరియు ఆర్టిజన్ కార్మికులకు స్టిచ్చింగ్ చార్జెస్ ఇవ్వవలసిందిగా కోరడం జరిగినది వీటి మీద చీఫ్ ఇంజనీర్ ,జెన్కో అధ్యక్షులు కేశబోయిన కోటేశ్వరరావు. మరియు రీజనల్ అధ్యక్షుడు యాకుబ్. రీజినల్ సెక్రటరీ కంటే రాజేంద్ర. మరియు జెన్కో ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి రమేష్, ఆర్టిజన్ సోదరులు కలవడం జరిగినది.



## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి :ఇంచార్జి ఏఎస్పీ రవీందర్ రెడ్డి

**భద్రాచలం, డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి ):**

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఇంచార్జి ఏఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు . నూతన సంవత్సర వేడుకలకు పోలీస్ యంత్రాంగం ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని. పోలీసుల అధ్వర్యంలో పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని అన్నారు . ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**పోలీసుల వారి సూచనలు నిబంధనలు తప్పక పాటించాలి...**

నూతన సంవత్సర వేడుకలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి చేసుకోవాలి . తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం .టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తాం. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం, న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది, మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు, బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం, ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి.పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్ కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఎస్పీ రోహిత్ రాజ్ ప్రజలకు సూచించినట్లు తెలిపారు.

# సత్వరమే పనులు ప్రారంభించాలి : ఐటిడిఏ పీవో



**భద్రాచలం, డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి ):**

పూసుకుంట గ్రామంలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజనులకు మౌలిక వసతులు ముఖ్యంగా కరెంటు, రోడ్డు, వ్యవసాయానికి సంబంధించిన పనులు ఫారెస్ట్ క్లియరెన్స్ కొరకు ప్రతిపాదనలు పంపినందున ఆ గ్రామాల లోని గిరిజనులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని పనులు ప్రారంభించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్ లో హార్టికల్చర్, అగ్రికల్చర్, కరెంటు, ఫారెస్ట్ అధికారులతో ఆ గ్రామంలో కల్పించవలసిన మౌలిక వసతులగురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పర్యటన సందర్భంగా గ్రామస్తులు కోరిన విధంగా రోడ్డు సౌకర్యం, పంటలు పండించుకోవడానికి కరెంటు సౌకర్యం, బోర్లు వేయడానికి ప్రతిపాదించినందున తప్పనిసరిగా రోడ్డు క్లియరెన్స్ కి ప్రతిపాదనలు సమర్పించినందున ఆర్ అండ్ బి అధికారులు ఈనెల 31 నుండి రోడ్డు పనులు గ్రామంలో నుండి ప్రారంభించాలని, కల్వర్టులు సంబంధించిన పనులు కూడా ప్రారంభించి రెండు నెలల్లో పూర్తి చేయాలని అన్నారు.అలాగే ఆ గ్రామంలో నీటి వసతి కొరకు తప్పనిసరిగా బోర్లు, కరెంట్ సరఫరా గ్రౌండ్ వాటర్, విద్యుత్ శాఖ అధికారులు జాయింట్ గా సర్వే చేసి జనవరి 20 వరకు బోర్లు, విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని, ప్రస్తుతం ఉన్న పాత బోర్లు ఏమైనా చెడిపోయి ఉంటే వాటి స్థానంలో రైతులందరికీ సరిపడే విధంగా 14 బోర్లు వేయించాలని అన్నారు. అవసరమైతే సోలార్ విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వడానికి కూడా ప్రయత్నించాలని అన్నారు. బోర్లు, కరెంటు సరఫరా అయిన వెంటనే ఐటీడీఏ ద్వారా హార్టికల్చర్ మరియు వ్యవసాయం చేసుకునే 20మంది రైతులకు ఐటీడీఏ ద్వారా మోటార్లు అందిస్తామని, కరెంట్ సరఫరా చేయడానికి సబ్సిడీ 70% ఉన్నందున మిగతా 30 శాతం ఐటీడీఏ ద్వారా చెల్లించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని, బోరు, కరెంటు సౌకర్యం కలగగానే తమ పొలాల్లో కనీసం రెండు లక్షల ఆయిల్ ఫామ్ చెట్లు వేయించి, అంతర్ పంటలుగా జొన్న, కొండజొన్నలు, బొబ్బర్లు, పొలం గట్ల వెంట వెదురు వేసుకునేలా వ్యవసాయ అధికారులు వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని, మునగ చెట్లు, ఇతర పండ్లకు సంబంధించిన చెట్లు వేసే విధంగా సూచించాలని అన్నారు. అధికారులందరూ సమన్వయంతో మంత్రివర్యులు చెప్పిన విధంగా వారికి కావాల్సిన అన్ని వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కరెంటు ఎస్సీ మహేందర్ రెడ్డి, ఏడి వెంకటరత్నం, జిల్లా ఉద్యానవన అధికారి కిషోర్, డీఎవో బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

# మ్యూజియం పనులు ముక్కోటికల్లా పూర్తి చేయాలి : ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్





**భద్రాచలం, డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి ):**

ముక్కోటి ఏకాదశి సమీపిస్తున్నందున తప్పనిసరిగా ట్రైబల్ మ్యూజియంనకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేసి మ్యూజియంను విద్యుత్ కాంతులతో విరాజిల్లేలా సంబంధిత అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోని మ్యూజియమును పర్యాటకులు ఆకర్షించేలా ముస్తాబు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సందర్శించి జరుగుతున్న పనులను సంబంధిత ట్రైబల్ మ్యూజియం కమిటీ సభ్యులతో చేపట్టవలసిన పనుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 9, 10 తేదీలలో సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం జరుగుతున్నందున భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున వారు తప్పనిసరిగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించేలా భద్రాచలం పట్టణంలోని ముఖ్య కూడళ్ళలో మరియు మ్యూజియం ఎదురుగా మ్యూజియం సంబంధించిన స్వాగత బోర్డులు ఏర్పాట్లు చేయాలని, పర్యాటకులు మ్యూజియం సందర్శించడానికి వచ్చినప్పుడు సాంప్రదాయకమైన దుస్తులు ధరించిన స్త్రీలు స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మ్యూజియంలో ట్రైబల్ కు సంబంధించిన పాతకాలపు వస్తువులు మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే వెంటనే చేపట్టాలని, పాతకాలపు ఇండనిర్మాణంలో కొండరెడ్ల కుటుంబాలకు సంబంధించిన గృహోపకరణాలు (సామానులు) అమర్చాలని, పర్యాటకులు సెల్ఫీ దిగేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పర్యాటకులు మ్యూజియమును సందర్శించి తన్మత్వయం చెందేలా పూర్తిస్థాయిలో విద్యుత్ దీపాలతో అలంకరించాలని, బోటింగ్ షికారు మరియు ట్రైబల్ కల్చర్, క్రీడా స్థలాలలో ఏమైనా మైనార్టీ పేర్లు ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, ఐటీసీ జిఎం చంగల్ రావు, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, డిఇ హరీష్, మలేరియా అధికారిని స్పందన, జేడీఎం హరికృష్ణ, ఈవో జిపి శ్రీనివాస్, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా రాజీనామా చేయాలి

## వామపక్ష పార్టీ నాయకులు డిమాండ్ చేశారు

**టేకులపల్లి, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి :**

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని, లేదంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయనను భర్తరఫ్ చేయాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం దేశవ్యాప్త పిలుపులో భాగంగా టేకులపల్లి లో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై హోం శాఖ మంత్రి అమిత్ షా అవమాన పరచడం దేశ రాజకీయ వ్యవస్థను తెలియజేస్తుందని దేశంలో బిజెపి పోకడలను విషదీకరిస్తుందని అన్నారు. అమిత మాట వెనక బిజెపి మత రాజకీయాలు దాగి ఉన్నాయని దేశ ప్రజానీకం అర్థం చేసుకోవాలని వారు కోరారు. అమిత్ షా రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచి తను నిజస్వరూపాన్ని చాటుకున్నాడని అన్నారు అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలని తన కేంద్ర హోం మంత్రి శాఖకు రాజీనామా చేసి నిజాయితీని చాటుకోవాలని హితువు పలికారు. లేనియెడల బిజెపి తన రాజకీయ విధానమేమిటో దేశ ప్రజలు మేధావులు ఆలోచిస్తారని ఆ తదుపరి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అమిత్ షా వైఖరికి వ్యతిరేకంగా దేశ ప్రజానీకం మేధావులు ప్రజాస్వామ్యవాదులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి చంద్రన్నవర్గం బానోత్ ఉక్లా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి, గుగులోతు రామచందర్, ఎట్టి నరసింహారావు, మాజీ సర్పంచ్ భూక్య కీరియా తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ రిపోర్టర్ల పై చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారికి కొత్తగూడెం జర్నలిస్టుల వినతి



**లక్ష్మీదేవిపల్లి డిసెంబర్ 30 ప్రజాజ్యోతి: –**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రిపోర్టర్లమంటూ చలామణి అవుతున్న నకిలీలపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కి కొత్తగూడెం జర్నలిస్టులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవల కాలంలో జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతో పాటు ఇతర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు యూట్యూబ్, పిడిఎఫ్, నాన్ రికగ్నైజ్డ్ పత్రికలు వంటి సామాజిక మాధ్యమాలను అడ్డుపెట్టుకొని రిపోర్టర్లంటూ ముసుగు ధరించి తిరుగుతూ వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పట్ల దృష్టి సారించి కఠినమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు జిల్లా ఎస్పీని కోరారు. అదేవిధంగా జిల్లా ప్రెస్ క్లబ్ పేరుతో ఈ నకిలీ విలేకరులు వసూళ్ల పర్వానికి తెరలేపినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ.. ఇకపై నకిలీ రిపోర్టర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిజమైన జర్నలిస్టులు ఆధారపురితంగా అవినీతి, అక్రమాలపై వార్తా కథనాలు ప్రచురించి సమాజానికి మేలు చేసేవారని, కానీ కొందరు నకిలీ జర్నలిస్టుల వల్ల అసలైన జర్నలిస్టులకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఇకపై ఎవరైనా అనుమతి లేని యూట్యూబ్, పిడిఎఫ్, నాన్ రికగ్నైజ్డ్ పత్రికల పేర్లతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఇమంది ఉదయ్ కుమార్, పండుగ రేశ్వంత్, చావా పాపారావు, దాట్ల రవీందర్ నరసింహారావు, ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# సీసీ రోడు నిర్మాణ పనులు ప్రారంభించిన- కోరం సురేంధర్



**టేకులపల్లి, డిసెంబర్ 30, ప్రజాజ్యోతి :**

టేకులపల్లి మండలంలోని కొత్తతండా గ్రామ పంచాయతీలో సోమవారం సీసీ రోడ్డు నిర్మాణ వద్ద పూజా కార్యక్రమం నిర్వహించి పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసేవిధంగా కృషి చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య దేవానాయక్, మండల నాయకులు ఇది గణేష్, పోషాలు, బద్రు, రవి, సుదీప్, గ్రామస్తులు తెరతెరలు పాల్గొన్నారు.

# ఐటిడిఏ లో స్టాల్ ఏర్పాటు ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోండి :ఐటిడిఏ పీవో

**భద్రాచలం, డిసెంబర్ 30(ప్రజాజ్యోతి ):**

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం కార్యాలయం ఆవరణలో ఉన్న గిరిజన మ్యూజియంనందు స్నాక్స్, చాట్, గిరిజన సాంప్రదాయ, ఇతర వంటకాల తయారీలో ఆసక్తిగల మరియు అనుభవం ఉన్న అభ్యర్థుల నుండి ఈ నెల 31 నాడు దరఖాస్తులు స్వీకరించబడునని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు మీ యొక్క వివరములు, అనుభవ ద్రవపత్రాలతో ఐటీడీఏ భద్రాచలం సమావేశ మందిరం నందు ఈ నెల 31 మంగళవారం నాడు మధ్యాహ్నం రెండు గంటలకు హాజరు కావాలని అదే రోజు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నియమ నిబంధనలకు లోబడి జరుపబడునని అన్నారు.